మెనూ ప్రకారం భోజనం అందించాలి

గంభీరావుపేట, మార్చి 22: పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు సూచించారు. మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ విద్యాలయంలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని శనివారం డీఈవో పరిశీలించారు. వీరితో మండల విద్యాధికారి గంగారాం, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

'మాస్టర్‌మైండ్స్' వార్షికోత్సవం

ఎల్లారెడ్డిపేట, మార్చి 22: మండల కేంద్రంలోని మాస్టర్‌మైండ్స్ పాఠశాల ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం వార్షికోత్సవంలో పలువురు అధికారులు మాట్లాడుతూ, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూ చించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఇక్కడ మాస్టర్‌మైండ్స్ పాఠశాలల చైర్మన్ రాజు సంఘాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కోనరావుపేట, మార్చి 22 : మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో తాడు మల్లేశంకు రూ.13వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా మాజీ సర్పంచ్ మంతెన సంతోష్ పంపిణీ చేశారు. ఇక్కడ జోర్రీగల మల్లేశం, రమేశ్, మాధవరెడ్డి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరెళ్ల పీహెచ్‌సీ సందర్శించిన స్టేట్ అబ్జర్వర్

సిరిసిల్ల రూరల్, మార్చి 22: తంగళ్లపల్లి మండలం నేరెళ్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఎల్సీడీసీలో భాగంగా స్టేట్ అబ్జర్వర్ డాక్టర్ అరుణశ్రీ సందర్శించారు. ఈ సందర్భంగా సర్వే ఎలా నడుస్తుంది? ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. జిల్లెల్ల సబ్ సెంటర్‌ను విజిట్ చేశారు. ఎల్సీడిసి సర్వే బాగా చేయాలని, జిల్లెల్ల ఆశ కార్యకర్త, ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్లను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కే అనిత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చంద్రిక, డీపీఎంవోలు సీహెచ్ శ్రీనివాస్, దేవ్ సింగ్, సూపర్‌వైజర్ రాజేందర్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All
EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech
PLOT FOR SALE
★శ్రీశైలం హైవే ఫ్యూచర్ సిటీతో రియల్ బూమ్. 30 వేల ఎకరాలలో అత్యంత అభివృద్ధి చెందుతున్న 4th సిటీలో ప్లాట్లు కొనండి... మంచి రాబడి... 6 వేలకే 1 చ॥గజం. Cont: 8008091512.
NT-329885
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ముస్తాబాద్ : బందనకల్ మొర్రాపూర్ గ్రామంలో కురిసిన వడగండ్ల వాన

రుద్రంగి : వడగండ్ల వర్షం నేల రాలిన వరి ధాన్యం

కోనరావుపేట : భూక్యారెడ్డి తండాలో రోడ్డుపై విరిగిపడిన చెట్టును తొలగిస్తున్న ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్

గాలివాన బీభత్సం

- వడగండ్ల వర్షంతో దెబ్బతిన్న పంటలు

రాజన్న సిరిసిల్ల, మార్చి22 (నమస్తే తెలంగాణ)/కోనరావుపేట/వీర్నపల్లి/చందుర్తి/ముస్తాబాద్ : జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లో గాలివాన, వడగళ్ల వర్షం బీభత్సం సృష్టించింది. శనివారం సాయంత్రం ఆరు గంటలకు మొదలైన వర్షం అరగంట పాటు దంచి కొట్టింది. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భారీ వర్షం కురిసింది. పదినిమిషాల పాటు కురిసిన వర్షానికి జిల్లాలోని చాలా మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గంటకు పైగా విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో అంధకారం నెలకొంది. సెస్ సిబ్బంది బ్రేక్‌డౌన్‌లను గుర్తించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. చందుర్తి మండలం సనుగుల, జోగాపూర్, కిష్టంపేట, మల్యాలలో 90ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు అధికా రులు ప్రాథమికంగా అంచనా వేశారు. కోనరావుపేట మండలంలోని కనగర్తి, మామిడిపల్లి, బావుసాయిపేట, వెంకట్రావ్‌పేట, వట్టిమల్ల గొల్లపల్లి, అజ్మీరా తండా, ముస్తాబాద్ మండలం బందనకల్, మొర్రాపూర్, ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట, వెల్దిపూర్, రామోజీపేట, చిక్కుడువానిపల్లి, పెద్దలింగాపూర్, అనంతారం, ముస్కానిపేట, గాలిపల్లి, రుద్రంగి మండలం మానాలలో వడగళ్ల వర్షానికి పెద్దఎత్తున పంట నష్టం జరిగినట్లు రైతులు తెలిపారు. కొన్నిచోట్ల కోతకు వచ్చిన వరి పూర్తిగా దెబ్బతిన్నది. వీర్నపల్లి మండలంలోని శాంతినగర్‌లో వరిపంట నేలవాలింది. సుమారు 35ఎకరాల వరకు వరిపంట నేలకొరగడంతో అన్నదాత ఆందోళన చెందుతున్నాడు. కోనరావుపేట మండలంలోని భూక్యారెడ్డి తండాలో ఈదురు గాలులకు వేములవాడ, మరిమడ్ల వెళ్లే ప్రధాన రోడ్డుపై చెట్లు విరిగిపడ్డాయి. దీంతో ఆర్టీసీ డ్రైవర్ ఎల్‌టి రామ్, కండక్టర్ ప్రవీణ్ రోడ్డుపైన ఉన్న చెట్లను తొలగించి ప్రయాణికులను గమ్యానికి చేర్చారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



చందుర్తి : వడగళ్లతో నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

భూగర్భ జలాలు సంరక్షించాలి

వేములవాడ రూరల్, మార్చి 22 : భూగర్భ జాలలను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నీటి పారుదలశాఖ ఈఈ అమరేందర్‌రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ జానకి పేర్కొన్నారు. శనివారం వేములవాడ మండలం మారుపాక రైతువేదికలో భూగర్భ జలశాఖ, ఆదరణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవంలో భాగంగా భూగర్భ జలాల నిర్వహణ, అభివృద్ధిపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, ఆదర్శ రైతులను సన్మానించారు. ఇక్కడ జిల్లా వ్యవసాయాధికారి రామారావు, సహాయ హైడ్రోజియాలజిస్ట్ రవీందర్, ప్రవీణ్‌కుమార్, సభ్యులు, రైతులున్నారు.

డబ్బుల కోసం బెదిరించిన పాత నేరస్తుడిపై కేసు

ముస్తాబాద్, మార్చి 22 : మండలంలోని పోతుగల్ శివారులోని తండాకు చెందిన ముడవాత్ బాల్‌రాంనాయక్ గతంలో నమోదైన కేసులో జైలుకు వెళ్లి ఇటీవలే విడుదల వచ్చాడు. వచ్చీ రాగానే గ్రామంలోని కొందరిని టార్గెట్ చేసి డబ్బులివ్వాలని లేకపోతే తప్పుడు ఫిర్యాదు చేసి కేసులు పెట్టిస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో గ్రామస్తుల ఫిర్యాదుపై పోలీసులు విచారణ చేసి తప్పుడు ఫిర్యాదు చేసిన పాత నేరస్తుడు ముడావత్ బాల్‌రాంనాయక్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.

అంకాపూర్ వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన రైతులు

చందుర్తి, మార్చి 22: నూతన వ్యవసాయ విధానంలో అవలంబించాల్సిన యాజమాన్య పద్ధతుల అధ్యాయానికి శుక్రవారం మండల రైతు సంఘం అధ్యక్షుడు చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో రైతులు అంకాపూర్ బయలుదేరారు. సాగులో విత్తనం నుంచి దిగుబడి వరకు తీసుకోవాల్సిన మెలకువలను వ్యవసాయ నిపుణులు సుభాష్, సైంటిస్ట్ రాజు,ఆదర్శ రైతులు మోహన్ రెడ్డి, గంగారెడ్డి ద్వారా అధ్యయనం చేశామన్నారు. ఇక్కడ ప్రధాన కార్యదర్శి సంటి బాబురావు, దమ్మ ఆనంద్, రమేశ్ రావు, తిరుపతి, రవీందర్ రెడ్డి, లచ్చిరెడ్డి, మహేశ్ రామస్వామి, మోహిని సంఘ సభ్యులున్నారు.

యువ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

వేములవాడ రూరల్, మార్చి 22 : యువ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్, వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని సినారె కళామందిరంలో యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాదాపు 62 మంది యువకులు రక్తదానం చేశారు. ఇక్కడ యువ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొడిశెల రాజశేఖర్, అధ్యక్షుడు తిరుపతి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేశ్, వైద్యులు చీకోటి సంతోష్, వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి, ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు బొంగాని శ్రీకాంత్, రక్తదాతలు పాల్గొన్నారు.

వనరుల పరిరక్షణ మన బాధ్యత

వేములవాడ రూరల్, మార్చి 22 : వనరుల పరిరక్షణ మనందరి బాధ్యతని నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి వెంకటరాంబాబు పేర్కొన్నారు. శనివారం వేములవాడ మండలం అగ్రహారం డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నీటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇక్కడ ప్రిన్సిపాల్ శంకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శకుంతల, శారద, ప్రసాద్, శ్రీధర్‌రావు తదితరులున్నారు.

శాలివాహన చక్రవర్తి జయంతి

కోనరావుపేట, మార్చి 22: మండల కేంద్రంలో శాలివాహన కుమ్మరి సంఘం అధ్యక్షుడు వంగపల్లి పరశురాములు ఆధ్వర్యంలో శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో చక్రవర్తి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలు వేసి నివాళుర్పించారు. ఇక్కడ నేతలు నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, నేతలు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, కుమ్మరి సంఘం నేతలు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : అరెస్టయిన బీఆర్ఎస్వీ నాయకులు

సిరిసిల్ల రూరల్ : బీఆర్ఎస్వీ నేతలకు సంఘీభావం తెలుపుతున్న బీఆర్ఎస్ సీనియర్ నేతలు

అక్రమ నిర్బంధాలు.. ముందస్తు అరెస్టులు

- జిల్లాలో బీఆర్ఎస్‌వీ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- చలో అసెంబ్లీ నేపథ్యంలో అరెస్టులు
- సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్ నేతలు

సిరిసిల్ల రూరల్, మార్చి 22: బీఆర్ఎస్వీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి బయలుదేరుతున్న బీఆర్ఎస్వీ నేతలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. తంగళ్లపల్లి మండలంలో తెల్లవారుజామున బీఆర్ఎస్వీ నేతల నివాసాలకు వెళ్లి, అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్వీ రాష్ట్రనేత చీమల ప్రశాంత్ యాదవ్ పేర్కొన్నారు. ఓయూలో విద్యార్థి నిరసన కార్యక్రమాలకు అనుమతి లేకపోవడం, విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోవడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వద్ద విద్యాశాఖ పెట్టుకొని, విద్యార్థులను సీఎం విస్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేనా ప్రజా పాలన అంటూ ప్ర శ్నించారు. కాగా అరెస్టయిన బీఆర్ఎస్వీ నేతలకు బీ ఆర్ఎస్ సీనియర్ నేత మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం అక్రమ అరెస్టులను మానుకోవాలని, ప్రజా పాలనలో అక్రమ అరెస్టులతో కొనసాగిస్తారా ? అని ప్రశ్నించారు. ఇక్కడ పొన్నాల చక్రపాణి, బోళ్ల వేని ఎల్లం యాదవ్, భాస్కర్ తదితరులున్నారు.

ఇల్లంతకుంట, మార్చి 22 : బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉండగా మండలంలోని బీఆర్ఎస్వీ, ఏఐఎస్ఎఫ్ నాయకులను శనివారం ఉదయం ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు బుర్ర సూర్యగౌడ్ మాట్లాడుతూ, ఇలాంటి అరెస్టులకు భయపడమని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఉద్యమంలో ఎన్నో మార్లు జైళ్లకు వెళ్లిన చరిత్ర బీఆర్ఎస్ నాయకులకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎండ్ర చందన్, గుంటి మధు, ఏఐఎస్ఎఫ్ నాయకులు మంద అని ల్, బండారి చందు, ఆదిత్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ఉన్న బీఆర్ఎస్వీ నాయకులు

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

సిరిసిల్ల టౌన్, మార్చి 22: అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్ అన్నారు. సిరిసిల్లలో బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బడ్జెట్‌లో ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి 25శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గురుకులాల్లో విద్యార్థులు పిట్టల్లాగా రాలిపోతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కనీసం సమీక్ష నిర్వహించకపోవడం విచారకరమన్నారు. రాబోవు రోజుల్లోనూ ఇదే విధంగా వ్యవహరిస్తే బీఆర్ఎస్వీ పక్షాన రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామన్నారు. ఇక్కడ బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు మానాల అరుణ్, ఎస్కే బాబా, సికిందర్, కంచర్ల రవిగౌడ్, కనుకుంట్ల వెంకటరమణ, తదితరులున్నారు.

నిర్బంధాలు, అరెస్టులతో కాంగ్రెస్ పాలన

వేములవాడ, మార్చి 22 : ప్రభుత్వం అక్రమ నిర్బంధాలు ముందస్తు అరెస్టులతో పరిపాలన చేస్తోందని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు పోతు అనిల్‌కుమార్ అన్నారు. విద్యకు తగిన నిధులు కేటాయించాలని లేదంటే అసెంబ్లీ ముట్టడిస్తామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హెచ్చరించడంతో శనివారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోతు అనిల్‌కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం అరెస్టులు నిర్బంధాలతో మాత్రమే పరిపాలన చేస్తుందని విమర్శించారు. ప్రజలు ప్రభుత్వాన్ని అడిగే హక్కులు లేకుండా చేస్తూ పోలీసులతో ఉక్కుపాదం మోపుతోందని ఆరోపించారు. ఇలాంటి పరిణామాలతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని, ముందస్తు అరెస్టులు, కేసులు మరింత ప్రజల పక్షాన కొట్లాడేందుకు ప్రోత్సహించే విధంగా ఉన్నాయన్నారు. ఆయనతోపాటు దిలీప్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

వేములవాడ : విద్యార్థి విభాగం నాయకులను తెల్లవారుజామున అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

యారన్ సబ్సిడీ కోసం 24న కలెక్టరేట్ ఎదుట ధర్నా

- సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ

కలెక్టరేట్, మార్చి 22 : యారన్ సబ్సిడీ కోసం ఈనెల 24న సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం బీవైనగర్‌లోని అమృత్‌లాల్ శుక్లా కార్మిక భవన్‌లో సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, పట్టణాధ్యక్షుడు నక్క దేవదాస్ మాట్లాడుతూ, 2023 సంవత్సరం బతుకమ్మ చీరలకు సంబంధించి పవర్‌లూం కార్మికులకు రావాల్సిన 10 శాతం యారన్ సబ్సిడీ డబ్బులు అందించడంలో ప్రభుత్వం, అధికారులు తీవ్ర కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఉగాది పండుగలోపు కార్మికులకు సబ్సిడీ డబ్బులు అందించాలని సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మార్చి 24న కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున ధర్నా చేపడుతున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అన్నల్‌దాస్ గణేశ్, సూరం పద్మ, సిరిమల సత్యం, ఒగ్గు గణేశ్, బింగి సంపత్, సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు కోడం రమణ

అస్వస్థతతో ఉపాధి కూలి మృతి

లచ్చయ్య (ఫైల్)

చందుర్తి, మార్చి 22: మండలంలోని ఎన్గల్ గ్రామానికి చెందిన ఉపాధి కూలి పసుల లచ్చయ్య (60) శనివారం అస్వస్థతకు గురై మృతి చెందాడు. రోజువారీ ఉపాధి హామీ కూలి పనుల్లో భాగంగా పనుల్లోకి వెళ్లిన లచ్చయ్య పనులు చేస్తుండగా తీవ్ర అస్వస్థతకు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు కూలీలు తెలిపారు. స్థానికులు అంబులెన్స్‌లో వేములవాడ ఏరియా దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతునికి భార్య రాజేశ్వరి కుమారుడు, కూతురు ఉన్నారు. ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందిస్తామని ఎంపీడీవో ప్రదీప్ కుమార్, ఏపీవో రాజయ్య తెలిపారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

వేములవాడ, మార్చి 22 : యోగాతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని యోగా శిక్షకుడు ఎలిగేటి కృష్ణ అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత యోగా శిక్షణ అందించారు. బీపీ, షుగర్, మోకాళ్లు, నడుము నొప్పులు యోగాతో నయమవుతాయని తెలిపారు. ప్రజలు ప్రతిరోజూ నిర్వహించే యోగా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం నీరటి తిరుపతి, ఫార్మసిస్ట్ పుష్పలత, సరోన తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి ఏడు శాతం నిధులు సరికాదు

కోనరావుపేట, మార్చి 22: రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి ఏడు శాతం నిధులు కేటాయించడం సరికాదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంగూరి రంజిత్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ కార్యక్రమం పిలుపులో భాగంగా శుక్రవారం తరలివెళుతున్న నేపథ్యంలో పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. వెంటనే కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ, అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం మండలాధ్యక్షుడు చిటినేని శివతేజరావు తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణ సంబురాలు

ముస్తాబాద్, మార్చి 22 : తుర్కపల్లి గ్రామంలో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సంబురాలను ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పంచాయతీ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ తీసి, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మల్లేశ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు నాగరాజు మాదిగ, మాజీ సర్పంచులు నాయకులు అంకని భాను మాదిగ, కాశోల్ల దుర్గాప్రసాద్ మాదిగ, గ్రామాధ్యక్షుడు అశోక్ మాదిగ, నాయకులు పాల్గొన్నారు.

మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

ముస్తాబాద్, మార్చి 22 : మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, ఇబ్బందులు కలిగించినా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ గణేశ్ పేర్కొన్నారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళను దొమకొండ గ్రామానికి చెందిన అమె సమీప బంధువు కుమ్మరి సత్యనారాయణ (33) అసభ్యకరంగా ప్రవర్తించాడని ఫిర్యాదు మేరకు సత్యనారాయణను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ గణేశ్ తెలిపారు.

బైండోవర్ ఉల్లంఘనపై జరిమానా

ఎల్లారెడ్డిపేట, మార్చి 22: అల్మాస్‌పూర్‌కు చెందిన భూక్యా జ్యోతి బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. గతంలో గుడుంబా తయారీపై అనుమానంతో రూ.లక్ష పూచీకత్తుపై అప్పటి తహసీల్దార్ బోయిని రామచంద్రం ఎదుట బైండోవర్ చేయగా, నిబంధన ఉల్లంఘించినందుకు జరిమానా విధించినట్లు సీఐ శ్రీనివాస్ చెప్పారు.

విద్యార్థులకు కంటి అద్దాలు అందజేత

ముస్తాబాద్, మార్చి 22 : నామాపూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు ఆర్బీఎస్‌కే నిర్వాహకులు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు అందించారు. శనివారం ఆదర్శ పాఠశాలలో నేషనల్ ప్రోగ్రాంఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్‌నెస్ అండ్ విజువల్ మేనేజ్మెంట్ కింద దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కంటి అద్దాలు అందించారు. ఇక్కడ డాక్టర్ అఖిల్ డాక్టర్ పవిత్ర, డాక్టర్ అరుణ, హెచ్ఎం నరసింహరాజు ఉన్నారు.

శతమానం భవతి

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కుంబాల మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

సిరిసిల్ల టౌన్, మార్చి 22: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కుంబాల మల్లారెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణితోపాటు నాయకులు కేక్ కట్ చేసి మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ తంగళ్లపల్లి మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న పెళ్లి రోజును పురస్కరించుకుని స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు చెప్పారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు అక్కరాజు శ్రీనివాస్, మాట్ల మధు, వేణుగోపాల్‌రావు, ప్రేమ్‌కుమార్, తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ బీమా భరోసా

కిషన్ భార్యకు బీమా పత్రాన్ని అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గంభీరావుపేట, మార్చి 22: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బరిగెల కిషన్ కుటుంబానికి శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో రూ.2లక్షల బీమా పత్రాన్ని అందించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కిషన్ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో బీఆర్ఎస్ పార్టీ మంజూరు చేసిన రెండు లక్షల బీమా చెక్కును బాధిత కుటుంబానికి పార్టీ నేతలు తెలంగాణ భవన్‌లో అందించారు. ఇక్కడ స్థానిక బీఆర్ఎస్ నేతలు పెద్దవేని వెంకటియాదవ్, బరిగెల అభిలాష్, తదితరులున్నారు.

'పది' పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ

జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్, ఎస్పీ మహేశ్ బీ గిటే

రాజన్న సిరిసిల్ల, మార్చి 22 (నమస్తే తెలంగాణ) : పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శనివారం కలెక్టర్ సందీప్‌కుమార్, ఎస్పీ మహేశ్ బీ గిటే జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య పాఠశాలలోని పరీక్షా కేంద్రాలు తనిఖీ చేశారు. కేంద్రాల్లో పరీక్షల సరళిని పరిశీలించారు. విద్యార్థుల హాజరు, గైర్హాజరు శాతాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే, జిల్లా కేంద్రంలోని కుసుమరామయ్య, గీతానగర్ బాలికల పాఠశాలల పరీక్షా కేంద్రాలను ఎస్పీ పరిశీలించారు. కేంద్రాల వద్ద బందోబస్తు సిబ్బందికి సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా 35పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన